ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ జూన్ నెల -వ తేదీ ఆదివారము



రాష్ట్రపతితో కొందరు పార్లమెంటు సభ్యులు త్రియుతులు పేరూగి సుబ్రహ్మణ్యం, కొత్త రఘురామయ్య - వెడ్డరు ఉత్తరప్రదేశ్ సభ్యులు, రాష్ట్రపతి రాజమాత కమలేందుమతి, ఆర్ కేషగిరిం పు, ఆత్మసింగ్ నామధారి

న్యూఢిల్లీ లేఖ — ఆంధ్రపత్రిక విలేఖరి

ఉస్మానియా వ్యవహారాలు-సోషలిస్టు-ప్రజాపార్టీ సమ్మేళనం - కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రప్రభుత్వం తీసుకొనవలసటం విషయమై హైదరాబాదు రాజకీయ నాయకులలో తీవ్రభేదాభిప్రాయాలున్నట్లు తెలుస్తోంది ఎక్కువమంది ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని స్థానిక ప్రభుత్వం క్రిందనే ఉంచి ప్రాంతీయ భావాలకు ప్రాముఖ్యమిచ్చేరీతిగా విద్యా విధానాన్ని సంస్కరించాలని, కేంద్ర ప్రభుత్వం దక్షిణప్రాంతంలో హిందీవ్యాప్తికి ఒక విశ్వవిద్యాలయం ఉండాలని గట్టిగా బాంధించేపక్షంలో ఖాళీగా ఉన్న తిరుమలగిరి సైనిక భవనాల్లో ఒక విశ్వవిద్యాలయాన్ని ప్రారంభింపవచ్చునని భావిస్తున్నారు ఇలాచేయటం ప్రాంతీయ విద్యాభివృద్ధికి దోహదంగా కూడా పరిణమిస్తుందని వీరిలక్ష్యం కాని మరికొందరు కేంద్రం ప్రస్తుత విశ్వవిద్యాలయాన్ని తీసుకోవాల్సిన లేక ఉన్నదాన్ని ఉన్నట్లుగానే ఉంచి ఉర్దులిపి బదులు నాగరలిపిని ప్రవేశపెట్టాలని కూడా భావిస్తున్నారు ఈ విశ్వవిద్యాలయాన్ని తీసుకోటంకోసం ఏర్పరచిన ప్రత్యేక సంఘాధ్యక్షుడు, ఇందుకు వ్యతిరేకమయిన సూచనలను వినటం అనవసరమని భావిస్తున్నట్లే తెలుస్తోంది విశ్వవిద్యాలయాన్ని కేంద్రం కైవసంచేసుకొని అనుసరించాల్సిన విధానాలపైమాత్రమే సూచనలను సలహాలను స్వీకరించటం సక్రమంగా ఉంటుందని ఈ సంఘాధ్యక్షుడు ఈ మధ్య ఒక ప్రజాసభి సభ్యుడు (హైదరాబాదు) వ్రాసిన జాబుకు ప్రత్యుత్తరంగా తెల్పాడు

సోషలిస్టు - ప్రజాపార్టీ

సోషలిస్టులు, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీవారు పార్లమెంటులో వేగాక ఈపాటికి దేశంఅంతటా సంపూర్ణంగా కలిసిపోయి ఉండాల్సింది— అది వారి అసలు నిర్ణయం ఢిల్లీలో నాయకులు జయప్రకాశ్ నారాయణ్ కృపలాని, సుచేతా కృపలానీ అశోక్ మెహతా, సి జి కె రెడ్డి బి యస్ మూర్తి, పారంగధరదాస్ కలసి చేసుకున్న నిర్ణయం ఇంతవరకు ఢిల్లీ పార్లమెంటుదాటి సాగలేదు చాలామంది కాంగ్రెసువారుకూడా దేశంలోపోషలిస్టు-ప్రజాపార్టీ రానురాను పరిపోషక ప్రతిపక్షంఅవుతుందని అనుకున్నారు కాని వివిధ ప్రాంతాల్లో వివిధ కారణాలవల్ల కాంగ్రెసునుంచి బయటపడిన వ్యక్తులతో ఏర్పడిన పార్టీ అవటంవల్ల, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ నాయకులవల్లగాని, నాయకత్వంలోగాని ఐక్యతను సాధించుకోలేక పోతున్నారనికొందరు ప్రజాపార్టీవారి మాట ప్రకారం అర్థమవుతోంది కాంగ్రెసు పైకి కనిపించకపోయినప్పటికీ ఒక రాజకీయ పక్షంకాదని, అట్టివారందరూ ఐక్యత్వంతో సుస్పష్ట రాజకీయ కార్యక్రమ సిద్ధాంతాలను అవలంబించి సమర్థనభేదాలోనూ దేశంలోనూ స్థిరపడేసేగాని ప్రజల్లో తాము అనుకునే భావాలు వ్యాప్తం కావాలనవని సోషలిస్టు ప్రజాపార్టీ ఐక్యవాదుల భావన అయితే మద్రాసు ప్రజాపార్టీ సమ్యోనిస్టులతో కలిసివుంది—ఉత్తరప్రదేశ్ వారు ఇటి రాజకీయ సమ్మేళనాలలో తమఇష్టం వచ్చినట్లు నిర్ణయాలు చేసుకుంటామని ప్రకటించారు

సోషలిస్టుల్ని ప్రజాపార్టీవారిని ఏకంచేసే రాజకీయాదులు, సోషలిస్టు ప్రజాపార్టీ నిర్మాణప్రయత్నం అనుకూలంకాదని అనుకుంటున్నారు, ప్రజాస్వామ్య రాజకీయాల అభివృద్ధికి ఇట్టి ఐక్యపక్షనిర్మాణం చాలా మంచిదనుకోవడం నేస్తున్నారని పెద్ద పెద్ద కాంగ్రెసువాయకులే అంటున్నారు

పార్లమెంటులో వ్యతిరేకపక్షం

పార్లమెంటులో ఉన్న 498 సభ్యులలో (ఇంకా ఒకచోట ఎన్నిక కావాలి) 362 మంది కాంగ్రెసువారు మిగిలినవారు ఒకరికి ఒకర్కి పరిపడని అనేక పార్టీలవారు 50 మంది సభ్యులున్న వ్యతిరేక పార్టీకి ప్రతిపక్షపు హోదాను యివ్వటానికి స్పీకర్ సంసిద్ధతను వెల్లడించాడు యింతవరకు 50 మందితో ఒక పక్షం ఏర్పడనేలేదు పార్లమెంటులో ఈమధ్య కొన్నికొన్ని విషయాలపై తీసుకొన్న ఓట్ల లెక్కను చూస్తే కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఓట్లు వేసినవారి సంఖ్యం 100 నుంచి 68 కు పడిపోయింది కాంగ్రెసువారు డిమాండ్లను ఓటుకు పెట్టేవేళకు సభలో ఉండాలని పార్టీ ఆదేశించింది కాని కాంగ్రెసు ప్రతికూలురకు అలా ఎవ్వరూ ఆదేశాల్ని యిచ్చే వీలు లేదు కొందరు చిన్న చిన్న మూలాల్లో ఉన్నారు కొందరు వ్యక్తులు ఎవరికి వారే పైగా కాంగ్రెసు వ్యతిరేకులల్లో ఒక పార్టీకి చెందిన అంటూ లేకపోవటంవల్ల ఒక పార్టీ సభ్యుడు చేసిన విమర్శనే మరొక పార్టీ సభ్యుడు చేయటం ఫలితకాలం వృథాకావటం జరగుతోంది స్పీకర్ చర్చాకాలాన్ని కాంగ్రెసుకు కాంగ్రెసు వ్యతిరేకులకు చెరి సగంగా పంచటం, కాంగ్రెసు వారికి మరికష్టముగా ఉంది 862 మంది ఉన్న కాంగ్రెసు పార్టీకి యిచ్చిన కాలాన్నే, ప్రతిపక్షపు సభ్యులనే హోదా అయినా లేనివారికి యివ్వటం తమకు అన్యాయమని కాంగ్రెసువారు అనేకులు పార్టీ ఆఫీసులో ఫిర్యాదు చేసుకున్నారు సంఖ్యకు తగిన నిష్పత్తిలో కాలాన్ని ఇవ్వక పోవటంవల్ల, తమకు తమతమ నియోజక వర్గాల సాధక బాధకాలను సభలో వివరించే అవకాశం లేకుండా పోతోందని వీరిభావన

కాంగ్రెసు పార్టీ కార్యక్రమం

కాంగ్రెసు సభ్యులు తమతమ నియోజక వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకొని రావటానికి, తమ సూచనలను సలహాలను మంత్రులుగా నియమితులైన సభ్యులకు అందించటానికి పార్టీ ఆఫీసు కార్యదర్శి శ్రీ వికల్ బాబు ప్రత్యేకపు ఏర్పాట్లు చేశారు ఈ సూచనలను సలహాలను పార్టీ సమావేశాల్లో యథేచ్ఛగా చర్చించి మంత్రివర్గానికి పార్టీ సహాయాన్ని లభింపచేయటమే ఈ ఏర్పాట్ల లక్ష్యం త్వరలో ఇవే ఏర్పాట్లు రాష్ట్ర శాసన సభా కాంగ్రెసు పార్టీలలో కూడా జరగవచ్చునని తెలుస్తోంది ప్రతి సభ్యుడు ఒక ప్రశ్న పత్రానికి సమాధానాలను వ్రాయటంద్వారా తనతన నియోజకవర్గపు సమస్యలను పార్టీదృష్టికి తెస్తారు సాధ్యమైనంత వరకు వ్యక్తిగతంగా వెళ్లి "మంత్రుల చేత పని చేయించుకోవాలనే దృష్టి దీనివల్ల మారిపోతుంది, సభ్యులకు గూడా తమ నియోజకవర్గాలతో సన్నిహితత్వం ఏర్పడుతుందని పార్టీ నాయకులు భావిస్తున్నారు పార్టీ తీరుపున ఒక వార పత్రికను నడపాలని శ్రీ మారిశ్చంద్ర హైడా (నిజామాబాద్) సూచించారు శాసనసభా పార్టీలకు, కాంగ్రెసు పంథకు సామరస్య సన్నిహితత్వాలను కుదిర్చేలాగా కాంగ్రెసు కార్యక్రమాన్ని కట్టుదిట్టం చేయాలని, సభ్యులు చాలాకాలం తమ నియోజక వర్గాల్లో తిరగటానికి వీలు ఉండేదు కనక, యువకుల్ని సంస్థలో చేర్చుకొని కాంగ్రెసును శక్తి వంతం చేయాలని శ్రీ సీతారామరెడ్డి (కర్నూలు) పార్టీకి సూచించారు వ్యక్తులకు ప్రాముఖ్యత నివ్వటంగాని అభిమానం చూపటంగాని మానేసి పార్టీద్వారానే దేశాభివృద్ధికి పని జరిగేటట్లు ఏర్పాటు చేయాలని శ్రీ టి యస్ విశ్వనాథ రెడ్డి (చిత్తూరు) సూచించారు పార్టీ సభ్యులు ఎప్పటి కప్పుడు ప్రతిపక్ష విమర్శలకు సమాధానం చెప్పే స్థితిలో ఉండాలని పార్టీ సమావేశాల్లో సభ్యులకు ప్రతి సమస్యనను వివరించి చెప్పటం అవసరమని శ్రీ కొత్త రఘుమయ్య (తెనాలి) పార్టీకి సూచించారు రఘుమయ్యను పార్టీ నాయకుడు విదేశవ్యవహారాల (పార్టీ) సంఘానికి కన్వీనర్ గానియమించారు ఇంకావివిధ శాఖలకు సంబంధించిన సంఘాలు ఏర్పడుతున్నాయి

నియంతృత్వ రాజ్యాల్లో సంస్కృతి

రచన — బెర్ట్రామ్ డి వుల్ఫ్

సోవియెట్ యూనియన్‌లో సంస్కృతికి ఏగతి పట్టిందో తెలుసుకొనడమే ఈ చర్చకు లక్ష్యం ఫాసిజమ్ నిరోధించినా నియంతృత్వానికి ద్వేషించకోరని మితవాదులు, తాము తలపెట్టనైనా లేని దుర్మార్గానికి అవధి ఊహించుకోలేని సభ్యావధారులు, తప్పుఅయినా ఒప్పుఅయినా అభ్యుదయం పేరిట జరిగినంతకాలం కళ్ళుమూసుకుని అంతా గుంచిదనే అపూర్వ వేదాంతులు సోవియెట్ యూనియన్‌లో సంస్కృతి ఈ వాడు ఎంతలో ఉంటో తెలుసుకొనడంలో కొన్ని పారపాట్లకు లోనవుతూఉంటారు

(1) ప్రభుత్వం తలక్రిందు లైనప్పుడు ఫీలింగ్ కూడా విజృంభించినా ప్రభుత్వం స్థిరపడగానే అంతరిస్తుందనే భ్రమతో వారు సంతృప్తి చెందుతూఉంటారు

(2) సోషలిస్టువ్యవస్థ ఏర్పడిన తరువాత "ప్రభుత్వమే క్రమంగా లుప్తమౌతుం దనే సిద్ధాంతంకూడా వారికి స్థైర్యం కొల్పుతుంది

(3) కళాకారులు రచయితలు శాస్త్రజ్ఞులు చరిత్రకారులు క్రమంగా నియంతృత్వం అనే "జగన్నాథ రథ చక్రాలక్రింద నలిగి పోతున్నవారు మాత్రం అన్యాయానికి గురి అయిన వారిపట్ల కాక అన్యాయానికి ఒడిగట్టినవారిపట్లనే సానుభూతి కలిగి ఉంటారు పైగా తాముకూడా అభ్యుదయదృక్పథానికి అంకితమైనవారమేనని అట్టి నేరాలకు తాము పాల్పడలేదనీ భావిస్తూ మోసపోతూ వుంటారు'

ప్రభుత్వక్షేమము భీతాహం

రష్యాలో అంతర్యుద్ధం సంభవించిన దినాలలోనూ, పశ్చిమ రాజ్యాల జోక్యం కారణంగా కొనసాగిన యుద్ధకాలంలోను క్షామంలోనుకూడా సంస్కృతీ రంగంలో నిజమైన స్వేచ్ఛ ఉండేది కళాకారులు రచయితలు ప్రభుత్వానికి అనుకూలంగా ఉండాలని ప్రభుత్వానికి విరుద్ధంగా కుట్ర పన్నకూడదనీ మాత్రమే ఆనాడు కోరేవారు ఆకలి ఒకవంక ఆశాభావం మరొకవంక ఊగిస్తూ ఉంటే నవజీవితనిర్మాణానికై అన్వేషణ సాగిస్తున్నదినాలవి అపాయం సంపూర్ణంగా తొలగిపోయే పర్యంతం ప్రభుత్వం ప్రతి చిన్న విషయంలోను జోక్యం చేసుకొనడం ప్రారంభించలేదు అంతర్యుద్ధం ముగిసి పోలెండుతో యుద్ధంకూడా సమాప్తమై సురక్షితమైన పరిస్థితి ఏర్పడేవరకు మెన్షెవిక్ పార్టీ నిషేధింపబడలేదు ఆ విధంగానే వ్యతిరేకపత్రాలన్నీ నిర్మూలింపబడి కమ్యూనిస్టు పార్టీలోనిప్రతికూలవర్గాలు కూడా సమూలంగా నాశనం చేయబడిన తరువాత మాత్రమే సంస్కృతీ రంగంలో కళాకారులను, రచయితలను ఒకత్రాటిపై ఒకే పథకానికి అనుగుణంగా నడిపించడానికి ప్రభుత్వం పూనుకుంది

మరొకసారి 1939 45 సంవత్సరాలలో తిరిగి యుద్ధం సంభవించింది దేశపు మనుగడే ప్రమాదకరమైన పరిస్థితిలోపడింది అప్పుడు తిరిగి రచయితలకు కళాకారులకు స్వేచ్ఛ ఇవ్వడము, ఆదరం చూపడము జరిగింది సెన్సార్ నిబంధనలు సడలించారు 20 ఏళ్ళుగా నోరునొక్కి వేయబడి ఉన్న లక్షలాది వంటి కవులకు తిరిగి ప్రోత్సాహమిచ్చి, వారు రచించి ప్రచురించడం కూడా జరిగింది అయితే ఏమో అపాయం కూడా తొలగిపోగానే సోవియెట్ నియంతలు తిరిగి తమ ప్రజలపైనా ఇతర దేశాల ప్రజలపైనా మరొక యుద్ధం ప్రకటించారు 1946లోనే ఝుడనోవ్ కమిక్ ఫారమ్ సమావేశంలో ప్రసంగిస్తూ సోవియెట్ కళాకారుల పైన రచయితలపైనా, గాయకులపైనా యుద్ధం ప్రకటించారు

దీనినిబట్టి ప్రభుత్వానికి అపాయం ఏర్పడినప్పుడు మాత్రమే నిరంకుశత్వం విజృంభిస్తుందనే అభిప్రాయం తప్పు అని స్పష్టమౌతుంది నియంతృత్వం ఎప్పుడూ ఉంటుంది అధికారం అంతా తమ చేతులలో కేంద్రీకరింపబడి ఉన్నా, ప్రజలు అంతా లొంగి ఉన్నా నియంతలు మాత్రం సంతృప్తి చెందరు వ్యతిరేక పక్షాలు కాని, ప్రభుత్వానికి అపాయం కాని ఉన్నంతవరకు సంపూర్ణంగా భీతాహం ఉండదు అవి లేనప్పుడే రచయితకు కళాకారులకు భీతాహం కాబట్టి లొంగతీసు కొనడం జరుగుతుంది

ప్రభుత్వం అంతరిస్తుందా?

పోషలిస్టు వ్యవస్థ నెలకొన్న తరువాత ప్రభుత్వం అనేదే క్రమంగా అంతరిస్తుందనే సిద్ధాంతం కూడా బూటకం 1937లో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక విజయవంతంగా సమాప్తమైంది "సోషలిస్టు వ్యవస్థ' నెలకొన్నదని స్టాలిన్ అధికారిత్వాన్ని ప్రకటించాడు ప్రాతికూల్యం లేకుండాపోయింది కాని అదే సమయంలో దేశంలో 'పర్జి (ప్రతికూలు రందరిని ఏరి నిర్మూలించడమా) తిరిగి పూర్వం మాదిరిగా అంశే నిర్దాక్షిణ్యంగా ప్రారంభమైంది

1646లో యుద్ధ భయం తొలగిపోయిన తరువాత కూడా అదే విధంగా కొత్త సిద్ధాంతాలు అమలులోకి వచ్చినవి చిత్రకారులు ఏమి చిత్రించాలో, ఏ పద్ధతి అవలంబించి చిత్రించాలో, కవులు ఏయే అనుభూతులు పొందాలో, వాటిని ఏపద్ధతులు అవలంబించి వ్యక్తపరచాలో పాలిట్ బ్యూరో నిర్ణయించి అనుశాసించడం మొదలు పెట్టింది పోషలిస్టు వ్యవస్థ నెలకొనడంతోపాటుగా అంతరించడానికి మారగా ప్రభుత్వం క్రమంగా నియంతృత్వంగా మారుతుంది జాతీయ జీవనానికి సంబంధించిన అన్ని శాఖలపైనా అధికారం చేజిక్కించుకుని అనుశాసించడం మొదలు పెట్టుతుంది

"మేము అభ్యుదయవాదులం

(8-వ పేజీ చూడుడు)



ఇటీవలివరకూ సెన్నపట్నం లైబ్రరీ డైరెక్టరుగా వుండి లైబ్రేరియాలో విశ్వరాజ్యసమితి సంస్కృతిసంఘాధికారిగా చేరుతున్న డి ఎస్. రెడ్డిగారికి ఈ మధ్య మద్రాసులో పలువురు ప్రముఖులు కలసి 'ఆరామ బిందు' చేశారు ఆ సందర్భంలో తీసిన ఈ చిత్రంలో న్యాయమూర్తి బషీర్ అహమ్మద్ సాయీద్, దేవాలయాల మంత్రి కె వెంకటస్వామినాయుడు, రెడ్డి, న్యాయమూర్తి పంచాపకేశయ్యర్ ప్రభృతులు గలరు

"ఆంధ్రరాష్ట్రనిర్మాణం కూడా ఒక గృహపరిశ్రమగా తయారైంది"



రాష్ట్ర సత్యాగ్రహ ఉద్యమాన్ని భీమవరంలో ప్రారంభించిన సుబ్బరాతరాజుదంపతులు

ఆంధ్రరాష్ట్రం వచ్చి పోయే ప్రమాదం తిరిగి ఏర్పడినట్లు కనిపిస్తున్నది ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ కూడా ఏదోవిధంగా ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేసి పారెయ్యాలని మహా ఆత్రంగా వున్నారు

కావాలని అంతా అన్నప్పుడు దూరంగా పోతుంది మనరాష్ట్రం అక్కర్లేదన్నప్పుడు వచ్చి మీదపడుతుందేమో తప్పుతోవాలేమో అని అనిపిస్తుంది దాగుడుమూతి వ్యవహారంగా వున్నది ఆంధ్రరాష్ట్రనిర్మాణం

రాష్ట్రం కావాలని స్వామి సీతారాం ప్రాయోపవేశం ప్రారంభించారు సత్యాగ్రహం నడుపుతున్నారు రాష్ట్రం అందరికీ కావాల్సిందే అని ప్రదేశ కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది

ఇదంతా చూస్తే ఇటీవలి కష్టనష్టవరదల్లాగా ఎవ్వరికీ తెలియకుండా రాష్ట్రం అమాంతం వచ్చిపడుతుందేమో అని

రాయలసీమ మహానేత అధ్యక్షుడు సి యల్ నరసింహారెడ్డిగారు రక్తం ఏరులై ప్రవహిస్తుంది సుమా అని హెచ్చరించారు

నిన్న మొన్నటివరకూ కరువుకాటకాలకు సురియైన రాయలసీమ ప్రజానీకం ప్రాణం గుప్పెట్లో పెట్టుకొని కాలం గడుపుతూవచ్చింది నూతులు అడుగంటినవి వాగులు వదులు ఎండిపోయినవి చిలకరించడానికైనా చుక్కనీళ్లు దొరకలేదు అలాంటప్పుడు ఏరులల్లాగా ప్రవహించడానికి రక్తం ఎక్కడ్నుంచి వస్తుందా అనే అనుమానం అస్మదాదులకు కలుగుతూ వుంది!

నెన్నపట్నాన్ని నెరిసగంగా పంచినా పూర్తిగా ఆంధ్రులకు ఇచ్చినా పురోగీధులన్నీ రక్తపుటేరులు కాగలవుసుమా అని ఎనకతిమిళనాయకులు కొందరు హెచ్చరికలు చేశారు నాయకత్రయుని వేదిక ధర్మగూడ అని, ఆంధ్రుల చంచలాభిప్రాయాలభర్మగూడ అని ఆ ప్రమాదం చాలా వరకు తీరిపోయింది

ఇప్పుడు రాయలసీమలో నుంచి ఆ సీమ ఏకైకప్రతిధి శ్రీ సి యల్ నరసింహారెడ్డిగారి మాట ఎనిపిస్తున్నది నిజానికి ఆంధ్రరాష్ట్రం వచ్చిపడే ప్రమాదం ఇంతిలోలేదు అని నరసింహారెడ్డిగారు తెలుసుకొనివుంటే వారు ఇలాంటి ప్రకటనలు చేసేవారుగారు అనులుచిక్కు అక్కర్లేవుంది,

ఆంధ్రరాష్ట్రం నిర్మాణంగురించి అసలువిషయం ఎప్పుడూ బయటపడటంలేదు నాయకుల ప్రకటనలు వారి మనస్సును ఎంతవరకు ప్రతిబింబిస్తున్నవో ఆ పరమాత్మునికైనా తెలుసుజో తెలియదో! రాజగోపాలాచారిగారు మన రాష్ట్రంగురించి ప్రధానమంత్రికి ఒకలేఖ వ్రాసారట! అందులో ఏముందీ తెలియదు

రాష్ట్ర నిర్మాణంగురించి 1938 లో కూడా ఇలాంటిలేఖే ఒకటి అడ్డుపడి వున్నట్లు ఆంధ్రకేసరి ప్రకాశంపంతులుగారు అప్పట్లో అన్నారు ఇటీవల ఈ రాష్ట్రంగురించి తనకూ, పటేల్‌కు పండిట్ నెహ్రూకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను బయటపెడతామన్నారు అప్పుడుగాని అసలుసంగతి బయటపడదన్నారు

ఇప్పుడు ఆలేఖలు బయట పడినవి వాట్ని పరిశోధకులకు వదలి వేయడం కంటే సామాన్యులు చేయ కల్గింది లేదు ఇంతవరకూ రాష్ట్రానికి అడ్డు తగులుతున్నది ఎవరో వెల్లడి అయింది అని ప్రకాశం పంతులుగారు అంటున్నారు ఆటంకాలను తొలగించాలంటే వాటినికల్పించేవారిని తొలగించ వలసివున్నట్లు కన్పిస్తుంది!

ఆంధ్రుల వ్యవహారాలేవీ రహస్యం కాదు ప్రతి చిన్న విషయంమీదా

భీమవరంలో ప్రాయోపవేశం చేస్తున్న స్వామి సీతారాం

రచ్చకెక్కడం, వీధుల్లో పడి నినాదాలు చేయడం మనకు అలవాటు ఒక్క రాష్ట్రం విషయం మాత్రం అంతా అతి రహస్యం చివరికది చిదంబర రహస్యం అవుతున్నది

రాజగోపాలాచారిగారు పండిట్ నెహ్రూకు వ్రాసిన లేఖనుగురించి ఊహాగానం విపరీతంగా సాగుతున్నది "ఇంటి విషయాల్లో కాలహరణం అత్యంత ప్రమాదకరం ఈ వ్యవహారము ఎంతత్వరగా పరిష్కారమైతే అంతమంచిది' అని మన ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు బహిరంగంగా ప్రకటించారు ప్రధానమంత్రికి వ్రాసిన లేఖ ఇందుకు పూర్తిగా భిన్నంగావుందని కొందరూ, విరుద్ధంగావుందని మరికొందరు అంటున్నారు మిగతావారనడం "ఎంటనే కాదు గాని కనీసం రెండు సంవత్సరాల్లో తప్పకుండా ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి వేయాలి" అని వ్రాసింది ఏమిటో వీరిలో ఎవరికి బాగా తెలుసునో చెప్పలేం ఎవరి ఊహాగానం యథార్థానికి సన్నిహితం గావుందో చెప్పలేం

అయినా శొంఠి రామమూర్తి పంతులుగారు, బులుసు సాంబమూర్తి మహర్షిగారు మొదలు సి యల్ నరసింహారెడ్డిగారివరకూ అందరూ రాష్ట్రం వస్తున్నట్లు, ఆవచ్చే రాష్ట్రంలో మద్రాసు లేనట్లు భయపడుతున్నారు మద్రాసులేని రాష్ట్రం బద్దవిరామమూర్తి సాంబమూర్తి ప్రభృతులు మరొకసారిచెప్పారు రాయలసీమచేరి వుంటే రాష్ట్రం మాకు అక్కర్లేదని నరసింహారెడ్డిగారు మరొక ప్రకటన చేశారు

స్వామి సీతారాం ప్రభృతులు ముందు నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రాన్ని ముందు ఏర్పాటుచేసి ఆ తరవాత వివాదగ్రస్త విషయాలన్నీ ఒక మధ్యవర్తి సంఘానికి నివేదించాలని కోరుతున్నారు

మద్రాసు, రాయలసీమ, వివాదగ్రస్త విషయాలైనవి కాబట్టి శ్రీకాకుళం మొదలు గుంటూరు జిల్లావరకూ (నెల్లూరుజిల్లా ఎటువుంటుందో ఇప్పుడే చెప్పడం కష్టం) ఆరుజిల్లాలనూ కలిపి ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తున్నాను అని ప్రధాన మంత్రి నెహ్రూ అనబోతున్నట్లు ఆంధ్రనాయకులలో ఎవరికో కల వచ్చిందట నిజంగా ఇలాంటిది జరగబోతుంటే ప్రతి జిల్లావారూ, ప్రతి తాలూకావారూ, ప్రతి పూరువారు, ప్రతిఇంటివారూ, ఇంట్లోవుండే ప్రతి ఒక్కరూ ప్రత్యేక, స్వపరిపాలనాధికారంగల రాష్ట్రాన్ని ఏర్పాటుచేసి పెట్టమని ఆందోళనచేయవచ్చు ఆంధ్రులు ప్రతి ఒక్కరూ ఒక్కొక రాష్ట్రాన్ని కోరడంలో అభ్యంతరం ఏమీలేదు అనేక భాషలలో ఒక రాష్ట్రం వుండరాదు గాని ఒక భాషగల అనేక రాష్ట్రాలుండవచ్చునని పట్టాభి సీతారామయ్యగారు ఒకప్పుడు చెప్పవుండలేదా?

రాష్ట్ర నిర్మాణానికి ఆంధ్రనాయకుల అసైక్యతే ప్రతిబంధకం అంటూ వచ్చారు ఇంతకాలం అందరూ ఆ అసైక్యం కేవలం గృహసమస్యే నని రాష్ట్రంఅస్తే అసైక్యతే ఐక్యతగా మారిపోవడానికి ఎంతో కాలం పట్టదని రాష్ట్రవాదులు వాదిస్తూ వచ్చారు ఈ గృహసమస్యా పరిష్కారానికి జరిగిన శ్రమ ఇంతవరకూ ఫలించక పోగా ఇప్పుడు ఈ రాష్ట్రనిర్మాణమే గృహపరిశ్రమగా మారిపోవడం చిత్రంగా వుంది!

రాను రాను రాష్ట్రనిర్మాణం ఒక గృహపరిశ్రమగా తయారైంది కదా! కనుకనే యీ కుటీర పరిశ్రమ నిర్వహణ బాధ్యతను స్వామి సీతారాం స్వీకరింపవలసి వచ్చింది

దీన్ని భారీ పరిశ్రమ చేయాలని కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారు

ఎవరిశ్రమ ఫలించి ఇది ఏ పరిశ్రమగా రూపొందుతుందో అని మిగతావారు అతిశ్రద్ధగా విషయాలన్నింటిని చూస్తున్నారు!

ఒక ఆంధ్రుడు

కథానిక

అభిమానం

శ్రీమతి యం పద్మావతీదేవి

ఎప్పుడు పొయింత్రం అవుతుందా, ఎప్పుడు మావారు వస్తారా అని పరదాపడ్తూ, వారు రాగానే మా పుట్టింటనుంచి వచ్చిన ఉత్తరం చూపిస్తే, ఏమంటరా అన్న మీమాంసలోపడ్తూ, ఉత్తరం మళ్లా చదువుతున్నాను ఇంతలో మా "బాబి' ఎక్కడినుంచో వచ్చి చేతిలో ఉత్తరం లాగి నన్ను వెక్కిరిస్తూ దాన్ని చింపెయ్యడానికి ప్రయత్నిస్తూంటే, దాన్ని చటుక్కున లాక్కొని వాడికి ఉత్తరంసంగతి తెలియకపోయిన అది ఇచ్చేదాక వదలి పెట్టడన్న భయంతో ఆడిస్తూ వీధివంక చూస్తున్నా మావారు మరి ఇదరు స్నేహితులతో కలిసి లోపలికి ప్రవేశించినా గదిలోకివచ్చి బట్టలు విప్పకుండా వీధి వసారాలో కూర్చొని వచ్చిన వార్తతో బాతాఖాని కొట్టున్నాడు పొద్దున్న వెళ్లినవారు ఇంతదాకా ఆఫీసులో నేవుండి, అవసరమైనవి మాట్లాడవలసినవి అక్కడే తెగతెంపులు చేసుకోకుండా ఎంత చేదుతే అంతనీరు వస్తున్నట్టు ఎంత సేపు కూర్చొని మాట్లాడితేగాని విసుగు వచ్చింది ఇంట్లోకి ఎవరైన ఆడవాళ్లు వచ్చి నాతో మాట్లాడితే "ఏమిటి ఆమాటలు కూరలుగురించి పొరుగింటి పుల్లమ్మగురించినీ ఏదైనా చదవడం రాయడం లేకపోతే కుట్టుకోకూడదూ' అని అనడం ఆయన స్వభావం కానీ వీళ్లమాటలు వీళ్ల తిరగడం గురించి ఎప్పుడైనా అంటే వుడికిపోయి నన్నుకసరడం అలవాటు

ఎలాగైనా ఇంట్లోకి పిలవాలన్న పంతంతో బాలిక్కో "నాన్న వచ్చేరు వెళ్లురా" అని పంపించే నేను పిలుస్తే ఆయన రారని నాకు తెలుసు ఎంగుకంటే ఎలవగానే లోపలికివస్తే భార్యకి వీళు లోకువ కారా అని తన్నుకాశు అనుకుంటారేమో నన్న భయం బాబి వెళ్లి ఎత్తుకోమని మారాం పెడ్తే అప్పుడు బట్టలుమిప్పాలని, స్నానం చేయమని జ్ఞాపకం వచ్చింది కాబోలు మళ్లా కలుసుకుందామని స్నేహితులకి వీడ్కోలుఇచ్చి పంపించేరు

గదిలోకి వచ్చి "చప్పుననీళ్లుపెట్టు" అని అంటూ బట్టలు చిలక్కొయ్యకు తగిలించేరు నేను నీళ్లుపెట్టి కాఫీ చేస్తూంటే నాకు వచ్చిన ఉత్తరం సంగతి ఆలోచిస్తున్న కాఫీ త్రాగుతూంటే ఇస్తే మంచిదా లేక భోజనం అయాక ఇస్తే మంచిదా అన్న తికమకలలోవుండి కాఫీలో పంచదార కలపడం మర్చిపోయి ఆయన స్నానం చేసిరాగానే కాఫీ అందించే బిరుగా చేదుగా వుందేమో తుపుక్కున కాఫీ పుమ్మారు "నీచదువు నీటిలో కలిపి పట్టేవుంది ప్రక్కవాళ్లి మ్మంటికి మా ఆయన నేనుచేస్తేనే కాఫీ త్రాగుతారు లేకపోతే పసిమీరా ఎక్కడా రుచి అయిన చూడరని' కోస్తారని నాల్గు చివాట్లు పెట్టేరు చేసేది లేక ఒక నవ్వునుతో పంచదార తెచ్చి మళ్లీ కలిపి ఇచ్చే ఆయన కాఫీ త్రాగుతుంటే సాబిగారు తనకు కూడా ఇమ్మనమని ఆయన జోల్లోనుంచి కప్పును రెండు చేతుల్తో లాగుతుంటే చేసేది లేక కుంచెం త్రాగి వాడికి కాఫీ ఇచ్చేపారు

పేపరు వచ్చింది ఈ తీరైరులో కూర్చొని సిగిరెట్టు ముక్క తిప్పకుండా కాలుస్తు మేఘాలుగా పొగవదుల్తూ ప్రపంచం అంతా గాలి స్తుత్తు అవార్తాపత్రిక పొడుక్కుంటి చివరదాక చదివి దాంట్లో ఏంతో సమాచార లేదన్నట్టు కనబొమ్మలు చిట్టంచుకుంటూ, తానే ప్రతిభాశాలి అయినట్టు, ఈ గడ్డెక్కిన పెద్దలకు బుద్ధి లేదన్నట్టు ఆలోచన్లో పడ్డారు నేను ఆ సమయంలో మాట్లాడడానికి దగ్గిరకు వెళుతే తాను ఇతరులను ఏమి చేయలేక పోయినా మెత్తగా వున్న వాళ్ళని మెత్తబుద్ధి అయిందనట్టు నాపొద కోపం చూపిస్తారన్న భయంతో వూరుకున్నా ఆయన ఎవరితోనేనా రాచకీయాల గురించి మాట్లాడుతే తాను ఏ పార్టికి చెందవట్టు చెప్తూ బియ్యానికి, గడ్డకి కరువుగా వుంటే దాన్ని పరిష్కరించగల పార్టి బలపరచాలని ఆయన సిద్ధాంతాలని చెళ్ళ బుచ్చేవారు ఇప్పుడు వుండీ చేయలేని వాళ్లు ఆయేరు కాబట్టి కుర్చీలో వుండి వాళ్లు లాభం లేదంటారు కాని ఏదైతే మట్టుకేం నాకురాత్రిళ్ళు రొట్టెలు కాల్చటం తప్పలేదు

నేను రొట్టెలు కాలుస్తున్నాను ఇంతలోకే మావారు ఆపేపరు మడిచి కుర్చీ ప్రక్కనుంచి నన్ను చూస్తూ "మా చెల్లెలు దగ్గిర నుంచి ఉత్తరం వచ్చింది వాళ్లు ఈ పండుగకు ఇక్కడకు వస్తారుట" అని చెప్పి మళ్ళా తాను మొహం త్రిప్పేసుకుని ఆలోచిస్తూ కూర్చున్నారు నాగు

మీ మోటార్ బండ్లను

వాగార్డు

లో భీమా చెయ్యండి

దక్షిణదేశమున మోటార్ భీమా కంపెనీలలో మేటి సంస్థ
అత్యల్పమైన ప్రీమియములకు అత్యధిక రక్షణ ఇస్తున్నది

వాగార్డు ఫైర్ అండ్ జనరల్ ఇన్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు:

'వాగార్డు హౌస్', 11 & 12, సెకండ్ లైన్ బీచ్,

మద్రాసు 1

ఇండియా అంతటను, సింహళమునను బ్రాంచీలు,
ఏజన్సీలు ఉన్నవి

హెచ్. డి. రాజా: జనరల్ మానేజరు

టెలిగ్రాం: Crossword

రు. 48,300

పోటీ నెం 33

అన్ని సరియైన 21 బహుమతులకు పంచిపెట్టబడును

అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడింది

అంక పరిగా నున్న ప్రతి అన్నరుకు రు. 2300 లు మొదటి రెండు వరుసలు పరిగా నున్న ప్రతి అన్నరుకు రు 350 లు. మొదటి ఒక వరుస పరిగా నున్న ప్రతి అన్నరుకు రు. 80 లు ఏ ఒక వరుసైనా పరిగా నున్న ప్రతి అన్నరుకు రు 20 లు & b లేక & c పరిగా నున్న ప్రతి అన్నరుకు రు 5/- లు

a	b		
c			

ఇచ్చిన చూపిన పదరంలో 12 నుండి 27 వరకు అంకెలవారీ విడువుగా గాని అడ్డముగ గాని అయిమూలలుగ గాని ఎట కూడినను మొత్తం 78 వచ్చునట్లు చేయవలెను ఒక సంఖ్య ఒక పారే వాడవలెను

అఖరు పోస్టింగు లేదీ 28-6-52. ఫలితము 8-7-52

ప్రవేశ నియమము: ఒక ఎంట్రీ రు 1/

4 ఎంట్రీలు రు 3/ లు 8 ఎంట్రీలు ప్రతిసెట్టు రు 0/ లు

గత ఫలితము

మొత్తం 32

18	23	18	28
26	25	16	15
19	14	27	22
24	20	21	17

పోటీ నెం 33

రూల్సు పై రేటువంతున రుసుముతో పాటాకాగితం మీద అన్ని ఎంట్రీలైను వంపవచ్చును రుసుము కుజీలర్లు ద్వారా గాని పోస్టల్ ఆర్డరు ద్వారా గాని బ్యాంకు డ్రాఫ్టు ద్వారా గాని వంపవలెను ఎంట్రీలు రిజిస్టరు కవరులో పంపితే మంచిది రిటర్నులో ఒక పెద్ద బ్యాంకులో రిపాజిటుచేసిన ఏర్పాటుపొల్యూషనులో లేక దాని వరుసలో పరిపోతియందు పొల్యూషను లేక వరుసలు మాత్రమే పరియైనదిగా ఘోషింపబడును పొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడంది పైబహుమతి మొత్తము రు 48,300/ లు కూడా చేరిన అంతా పంపిన పొల్యూషనుల సంఖ్యను బట్టిమారును కాని గ్యారంటీ చేయబడిన బహుమతులు మారవు ఫలితములు గాను ఎంట్రీలతో వ్యక్తత అడ్రెసు ప్రాని పిల్ల అంటించిన కవరు పంపవలెను అర్థనైజర్లు తీర్పు కాయము వ్యాయబద్ధమైనదిగా నుండును మీ ఎంట్రీలు, రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి

Redfort Trading Co (44) Regd Post Box 1337 Katra Neel Delhi

శతమూలికాది లేహ్యము

40 తు - రు. 18-0-0

లోహభస్మకసింధూరముతో, కర్పూరాదులతో తయారుచేయబడినది

ఈ లేహ్యము పురుషులకు సమస్త సుఖవ్యాధులవలన కలుగు బాధలను శరీరమున అయలుదేరు పొడలు మచ్చలు; 20 పేహములను 18 క్షుద్రపుండలను పుట్టుతూల కునుపులు వస్తనంతానము మొన్నీ చక్కని సంతానము కలుగజేయును

శ్రీ భుజంగరాజైద్యశాల తాళ్లచెరువు, తూర్పు గోదావరి జిల్లా

రక్తశోధి

బలహీనము, నరముల బలహీనము

మొదటగుపాటికి **Deschiens' syrup**

దేహమును నరమును బలపరచును

ఇది ఆరోగ్యము ఇంకము ఉత్పత్తిగలిగినదని 30000 ముఖ్యవైద్యులు ఎత్తిచూపియున్నారు

దేహమును నరమును గమనించుము

ఎక్కడనుచిత్కు

జెకోస్లోకియాలో ప్రఖ్యాతిగాంచిన 'స్కోడా' కంపెనీవారిచే తయారుచేయబడిన

ట్రాక్టర్లు, డీజిలుయింజన్లు



26 హార్సుపవర్ "జెతర్" ట్రాక్టరు

డీజిలు ఆయిలుతో పనిచేయును బొంబాయి ప్రభుత్వమువారితో ప్రత్యేక సర్టిఫికెట్టు పొందినది అన్ని రాష్ట్రములలో ప్రసిద్ధిగాంచినది దీనిపైజా గల అన్ని ట్రాక్టరులకంటే ఖర్చుతక్కువలో ఎక్కువ పనిచేయును ధర తక్కువ సదినపద్ధతులతో తయారు చేయబడినది.

డీజిలాగములు, సర్వీస్ ఎల్లప్పుడు లభించును ట్రాక్టర్లకు పనికి వచ్చు అన్ని వ్యవసాయ పనిముట్లున్నూ, ట్రైలర్లు దొరకును ఒకసారి మా షో రూములకు దయచేసి చూడండి.



స్కోడా డీజిలుయింజను

8 నుండి 55 హార్సుపవరు వరకు
కోల్టు స్టార్టింగు హార్ జెంటల్ మరియు వర్టికల్

డీలర్లు: కృష్ణా, గుంటూరు తూర్పు, పశ్చిమ గోదావరి విశాఖపట్టణం జిల్లాలకు

ది పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్

ప్రొప్రయిటరు వల్లూరుపల్లి కేశవరావు చౌదరి

B 42 కాళేశ్వరరావు మార్కెటు, విజయవాడ 1

అభిమానం

(5-వ పేజీ తరువాయి)

ప్రశ్నార్థకంగా చూస్తూ ఏమకాలాలో తోచక పూరుకున్నారు కానీ బాలో కేసే తర్కవితర్కాలు చేసుకుంటూ, రొట్టెలు కాలుస్తున్నాను

ఆయనకు, నాపుట్టిన్న, మా వాళ్ళన్న గిట్టదు దానికి కారణం మా పెళ్లిలో ఆయనకు చేయవలసిన గౌరవం చేయలేదంటారు అది అప్పుడప్పుడు చెప్పుకుంటారు నా కూడా మీ వాళ్లు ఏ మి రకం చేయలేదంటే లోకక్రొక్కిన త్రాచుపాము లా కనామీద ఎగురుతారు అరోజుల కడిచి మరిచిపోయాను మా బావిగాడు కడుపులో ఉన్నప్పుడే మావాళ్లు వన్ను తీసుకొనవెళ్లమంటే, అక్కడ హాస్పటులు లేకపోతడంవల్ల పరిణయిన వైద్యం పత్యం జరగదేమో వన్న భయంతో పంపించనని కానీరు. పోనీ, మూమ్మ పహరాయానికి వస్తావంటే, రాబడ్డు అని రాసేరు పిల్లాడు పుట్టేడు వాడు కళ్లముందు పెరిగి బంతి నాక అడ్డూంటె వాడి నురించి గాలిమేడలు కట్టుకుంటూ, మా ఇళ్లనురించి మజీచి పోపాలు దిగమింగ కుంటూ కాలక్షేపం చేస్తున్నాం కాని ఈ ఉత్తరం మావాళ్ళదగ్గర్నుంచి రావడం, ఆయన వాళ్లకాళ మా వాళ్లు మా డా వస్తే, ఏలాగు, ఏవిధంగా వాళ్లని ఇంటో వుంచి గౌరవించడమా అన్న బాధతో ఆయన ఆలోచించడం నాకు తెలియక పోలేదు

అయన కుర్చీనుంచి చటుక్కున లేచి బాదగిరకువచ్చి కొరకొరచూస్తూ "ఎప్పుడు వస్తారు మీవాళ్లు" అని అడిగేరు "మీవాళ్లులాగే వాళ్లు 25 తారీఖు దిగుతారు గాబోలు' అనింపాడిగా అన్నా "మీవాళ్లంతా మనల్ని ఉద్ధరించడానికి కాబోలు రావడం మనమేదో అప్పులేకుండా కాలక్షేపం చేస్తూంటే వీళ్ళిరాగానే, మన ఇళ్లు వళ్లు గుల్ల వాళ్లు చేసి పెళ్లి అన్నా, ఏడాదంకం పెట్టి, సినిమాలు చూడలేదని, కాఫీహోటల్సు కైనా తీసుకువెళ్లలేదని, సరియైన చీర్లా జాకెట్లు పెట్టలేదు" అని అందరితో చెప్పి దెప్పుతుంటారు వీళ్లకి పెట్టే బదులు, కుంటువాడ్కి గుడ్డివాడ్కి పెడ్తే పయమని తన అక్కసంతా ఒక్క సారిబలకపోసినట్టు అంటూంటె, నోరు నొక్కుకుపోనట్టు మాట విసురుదామనుకున్నాను కాని దీనివల్ల కార్యం కొనవాగదని పూరుకున్నా పోనీ మీవాళ్లకుమట్టుకు ఒక చీర, జాకెట్టు, పంచలు బట్ట కొనండీ మా వాళ్లు వస్తే కేసేదో పర్దుకుంటాను అని అన్నా "చాల్లే, వచ్చినవాళ్ళకు ఏమి లేకుండా పంపిస్తా మేమిటా, ఏది చేయాలన్నా ఇవ్వడు వంద రూపాయల చెచ్చుదాంతో బియ్యం బ్లాకు మార్కెట్టులో కొందామను కున్నా దొరకకపోవడం" అని సుమం చిట్టుం చుకుంటూ అని లోపలికి వెళ్లి ఒక సిగరెట్టు కాల్చి జాపెహంమీద నుంచి ఒక పెద్దనుబ్బు పెట్టున్నట్టు పొగ వదిలేడు మళ్ళా కుర్చీ, మా కర్చాని రెండు చేతులూ మెడక్రిందికి పోనిచ్చి బుట్టలుమ్మట్టా ఆలోచించసాగేరు, నారోటెలు కాల్చడం అయింది బాబి బంతితో ఆడుతున్నాడు బంతిని ఆయన ఒళ్ళో పెట్టి తనతో ఆడమని అల్లరి

చేస్తూంటే ఆయన ఆలోచనలు పటాపంచలయి నిద్రలో కలవరపడినట్టు హఠాత్తుగా లేచి బాబితో ఆడుతున్నారు

చాలా పొద్దెక్కింది భోజనానికి రెండని అంటె, రొట్టెలు ముందు మాకొద్దని, కసుగుకూ, విసుక్కుంటూ తిన్నారు బాబిగాడు పాలుత్రాగి పడుకొన్నాడెప్పుడో పడుకోక వాళ్లన్నాని జోకట్టమని అల్లరిచేస్తున్నాడు ఆయనకి బుర్ర వేడెక్కి, సిగరెట్టు పొగలో ఆయన మొహం దాచుకుంటూంటె నాకు తగని కోపంవచ్చి, ఎందుకు అలా సిగిరెట్లు కాలుస్తారు, ఆసలే శరీరం కెడించి దానికి తోడు ఆ సిగిరెట్లు" అని అంటుంటె, ఆయన సిగిరెట్టు అమాంతంగా గిరవేటు వేసి, బాబిగాడ్ని గట్టిగా జోకొడ్తున్నారు ఆయన ఏ పరధ్యానంలో జోకుట్టూన్నారో కాని అతని కిట్లు గట్టిగా చుర్రుమంటూ బాబి పీపుమీద తగుల్తూందెమో వాడు మరీ గట్టిగా వెట్టగా కేకలు పెడ్తూంటే "బాబూ మీపుమ్యాం వుంటుంది మీ పక్కమీద మీరు పడుక్కుందురూ" అని అని బాబినిజోకట్టి నిద్రపుచ్చి వంటింట్లోకి వెళ్లాను

తిండతిని వంటిల్లుపడ్డి లోపల్కి వస్తె-నన్ను రానివ్వనన్నట్టు రెండు కాళ్లు, రెండుచేతులు, మంచం రెండు వేపులా జాపేసి పడుక్కోవడం నాకు నవ్వొచ్చింది తలుపు వేసి దగ్గరకువెళ్లి పద్దన్నట్టు మొహం గోడవేపుకి తిప్పేసుకున్నారు కావాలని మంచం చివర్న కూర్చొని కాళ్లు పడదామని కాళ్లు మీద చెయివేస్తే కాళ్ళు ముడుచుకున్నారు ఆయనవంక దీనంగా చూచి బుగ్గని, జుత్తుని, నిమిరిన నాచెయ్యిని విసిరి పారేసినట్టు లాగి పారేసారు "ఎందుకు కోపం అని అంటే మాటాడక పూరుకున్నారు

బాబిగాడు నేను ఒకమంచంమీద పడుక్కొని నిద్రపోయేము నేనుకొంచెం తెల్లవారి లేవ్వంగ అలస్యం అయిందేమో, మావారు కొంప మునిగిపోయి పట్టు నిప్పు అంటిస్తున్నారు నేను చడిచప్పుడు లేకుండా అన్నిఎనుం తీర్చుకొని వచ్చేలోపల ఆయన కాఫీ కలిపి కప్పు అందించేరు నేనేమి మాట్లాడకుండా కాపి తాగేను తానే ఇవాళ కంటచెస్తా వన్నట్టు ఇంకో కంపటి మట్టిస్తుంటే చూస్తూ ఆయనకి కోపం తెప్పించాలని మౌనంగా బియ్యంకడిగి ఎత్తెనరుకు ఆయనకి బుట్టతో బియ్యం అందించేను ఆయన అగిన్నె అంగుకొని కోపంగా కళ్లెర్రచేసి, గిన్నెని, బట్టుని ఎంత బలంతో విసరాలో, రెండు చేతుల్తో విసిరేరు నాకు నవ్వువచ్చి నవ్వేను ఆయన వుడికిపోయి "చాల్లే నీగప్ప అక్కడికి పోరు మూసుకొని పడచప్పుడు కాకొయ్య' అని బట్టలు వేసుకుని విధిలోకి విసురుగా వెళ్ళేరు ఇవాళే ఆయన వచ్చేలోపల వంట తెమల్చక పోతే ఏమో హంగామా అవుతుందన్న భయంతో బాబి నన్ను అల్లరి పెట్టన్నా వాడికి బిస్కిట్లు, ఆట వస్తువు ఇచ్చి ఊరుకోపెట్టి వంట ఒక గంటలో ముగిచ్చేసు ఆయన భూం భూం రాడ్తూ వచ్చేరు భోజనానికి లేవండని పిలిచేను ఆయన కంగుమంటు కూర్చొంటె "ఎంత తప్పున, ఏమన కుండా బోంచేసి ఆఫీసుకి బల్దారా" అని మనస్సులో కెయ్యి దేముల్లకు మొక్కుకుంటూను పచ్చడి కలుపుకొని తింటూంటె ఎక్కడుందో ఒక వెంట్రుక ముదితో జోల్లోకి వెళ్లిపోయింది, ఆయన నావంక చూస్తూ, దానిని పైకి లాగుకుంటె నా ఒళ్ళు కంపించి పోయింది "ఏం చెయ్యమరా భగవంతుడా" అని ఆయనవంక దీనంగా చూచేను ఆయన మాట్లాడకుండా బోంచేసి, బట్టలు వేసుకుని బాబినికూడా పలకరించకుండా వెళ్లిపోయేరు నేను భోజనానికి కూర్చొన్నా నేకాని ముద్ద నోటోకి పోలేదు ఎలా వెళ్తుంది మావాళ్ల దగ్గిరనుంచి వచ్చిన ఉత్తరం గురించి ఎందుకు చెప్పేనా ఆయన మనస్సును ఎందుకు బాధ పెట్టానా' అని నాలో నేను అవస్థ పడుతూంటె నాకు సమర్థింపు కోసం మళ్ళా ఇంకో ఆలోచనవచ్చి "ఆయనకెందుకు బాధ పడాలి? మావాళ్లు ఎప్పుడూ గుమ్మకం ఎక్కకపోయినా, ఏనాడు గౌరవం కొద్దివస్తానంటె, ఎందుకు అంత ఈసడింపు ఏం వాళ్ల బాకీ వస్తేమట్టికి, నేను వంటదాని లాగ వండి వారికి అన్ని సదుపాయాలు చేసిపెట్టాలి కాబోలు పెళ్లయిన దగ్గిరనుంచి నాకు ముద్దు ముద్దట్లు జరుగకపోవడం పరికదా, పీవంగా అనుకున్నప్పుడు పక్కన పేపల్లె వున్నప్పుడు ఇప్పుడు ఎందుకు ఇంత అక్కసు ఆ గోలాను పోని మా వాళ్లకు ఏ వద్దని రానేస్తే ఈ తుఫాను తగులుతుందని అనుకుంటూ భోజనం దగ్గిరనుంచి లేచాను ఎలాగో భోజనం తరువాత పడుక్కుందామంటే, మా బాబిగాడిగోల ఎక్కువయింది వాడ్ని గదమాయించినా పూరుకోక పోవడం మూలాన చికాకు కోపం ఎక్కువయి రెండు తగల్ని చెట్టపట్టికి ఏడ్చి ఏడ్చి పడుక్కున్నాడు ఇకను నాకేమి తోచక మా వాళ్ళకు రావద్దని కాయితం, కలం పుచ్చుకొని రాయడానికి మొదలు పెట్టాను

అక్కయ్యకు

నీవు బాగ పిల్లలు, క్షేమమని రాసింది చూచి మేము చాలా సంతోషించేము మిమ్మల్ని చూడడానికి మేమెంతో ఆదుర్దా పడుతున్నాము కాని నమ్మ అయినప్పటికి, ఇక్కడ ఇల్లు, చాలా ఇరకుగా వున్నందున, బియ్యానికి నీళ్లకి చాల కాటకంగా వున్నందుకు, మీరు పిల్లలవస్తే, మేము చేయవలసిన పదుపాయాలుగాని, దానికి ఉత్సాహాలుగాని వుండకపోవు అని నా అభిప్రాయం అయినప్పటికి మీరు పిలుచుదురుగానివస్తే మాకు కొమర్యాలతో తృప్తికలిగించడానికి ప్రయత్నిస్తాం మా వారు మిమ్మలని రమ్మనమని మరీ మరీ రాయమన్నారు పిల్లలకు జాముద్దులు బావగారిని అడిగేనని చెప్పు ఉత్తరం రాయి ఇట్లు

మీ చిల్లెలు

పద్మ

ఈ ఉత్తరం రాసి ఆయనరాగానే చూపుద్దామనుకొని ఆయన టేబిలుమీద వుంచెను ఆయన పాయత్రం విసురుగావచ్చి యథాప్రకారంగా పనులు ముగించి టేబిలుమీద నేనురాసిన ఉత్తరం తీసి చదివి అందులో వున్న గూఢార్థం అర్థమయినట్టు ఒక చిరునవ్వు నామీద విసిరి పూరుకున్నారు

25 వ తారీఖు రెండు రోజులుండగా ఆయన తన పెల్లిలికి బావగారికి పిల్లలకి తగిన గౌరవ మర్యాదలకు ఎక్కడలుంగం కలుగుతుందేమోనని బజారుకి వెళ్లి వాళ్లకి కావలసినబట్టలు ఇంటికి తీసుకొచ్చి గొప్ప ఘనకార్యం చేసిన వానిలా నాకు చూపించేరు "నాకెందుకు చూపిస్తారు మీరు చేయవలసింది చేస్తూ కూచోవలో ఎందుకు" అని మొహం తిప్పేసుకున్నాను "ఇంట్లో అన్నీ వున్నాయా, లేక వాళ్లు వచ్చేటప్పటికి అడిలేదు ఇవతలదంటె, నేను పూరుకొను" అని గట్టిగా నాకు వినపడేటట్టు అన్నట్టు అరచేరు బాబికా పప్పులకు రాసి ఇచ్చేను, అన్నీ సాయింత్రానికల్లా సిద్ధం చేస్తాను అని భోజనంచేసి వెళ్ళిపోయారు. సాయంత్రం రాగానే పప్పులు తీసుకొచ్చేరు కాని బియ్యం ఎక్కడదొరకలేదని గుటకలు మింగుతూ కొచ్చేరు పోనీ బ్లాకుమార్కెట్టులో కొనమంటే వాళ్లకి గొంతుక్కి ముడికొడ్తాన్నారు ఎలాగైనా బియ్యం తీసుకోరండి లేక పోతే వాళ్లు వచ్చేటప్పటికి మన గొప్ప బయలుపడ్తుందని వ్యాఖ్యానం చేశాను రేపు తెప్పక చూస్తానని పూరుకున్నారు

మధ్యాహ్నం తీరుపడిగా కూర్చొని బాబిగాడితో ఆడ్తూ ఉంటె, తలుపు చప్పుడయిన శబ్దంవిని మా మరదలు వచ్చిందేమోనని తలుపుతీస్తే ఎవరో మాట వెత్తిపూదురుంచి దిరిపి "ఇదిటీ, ఈ మాట మీ అక్కగారు మా కిమ్మన్నారు" అని చెప్పి వెళ్లిపోయేడు నా కాశ్చర్యం వేసింది ఆ ఉత్తరంలో వాళ్లకి ఇప్పట్లో ఇంకా ట్రాన్స్ఫరు ఆర్డర్లు రావండున కలేమని, వాళ్లకి కుమర్తిగా బియ్యం దొరుకుతున్నా, రవాణాఇబ్బందులు వుండటంవల్ల ఈ కొంచెం బియ్యం పంపించవందుకు తుమించమని ఆశీర్వదనలతో ముగిస్తూ మమ్మల్ని అక్కచక్కు రమ్మని రాసింది నాకు చాలా ఆనందం కలిగింది నేను రాసినదానికి పరిగ్గా జవాబు చెప్పిందని సిగ్గుపడ్డా

సాయంత్రం మా వారు హడావిడిగా వచ్చి "పంచికే బంటనే బియ్యం తీసుకురావాలి" అని గుక్కతిప్పకుండా అంటె గబుక్కుత్తు చేయడానికి ఓ పెద్దపంచీ అందించే "ఏమిటి ఇంతపంచీ ఎందుకూ? ఎక్కడిస్తావో ఈ పంచీనిండా బియ్యం ఏదో బాల్గుళేర్లు పట్టేపంచి ఇవ్వు చాలు" అని అన్నారు చిన్నపంచీ అందించేను కాఫీ త్రాగమని బ్రతిమాలినా, కొంప మునిగిపోతున్నట్టు పద్దని గబగబా గుమ్మందాక వెళ్లంటె నేను లోపలికి రమ్మన్నాను. ఆయన విసుగ్గా "ఎందుకే లోందరగా చెప్పు సంగతేమిటో" అని అంటుంటె, మా అక్క పంపించిన మాటను చూపించేను "ఏమిటిది ఎవరు పంపించేరేమిటి" అని కంగారుగా అదర్దాగా అడుగుతే మా అక్కయ్య పంపించిన ఉత్తరాన్ని చూపించేను ఉత్తరం చదువుతూ నిశ్చాంతపోయేరు ముఖం ఒక్కసారి వుబ్బిపోయినట్టు నవ్వేగ ఇంతల్లోకి ఇంట్లోకి ఉత్తరం వదలి పోష్టుజవాను వెళ్లేడు మా వారు హడావిడిగా ఉత్తరంచూసి చదువుతే వాళ్ల పెల్లి రానిపట్లు తెలిసింది దాంట్లో తన భర్తగారి స్నేహితుడు డిప్యూటీ కలెక్టరుగా పనిచేస్తూ వాళ్లని ఆహ్వానం చేసినందున వెళ్తున్నామని, ఇంకొక మాటు తెప్పక పిలుచేసుకొని వస్తామని రాసేరు మా వారు వన్ను చూసి నవ్వేరు ఆయనతో పాటు నేను నవ్వేను—ఇవిగో మీ అళియాలు అన్నట్టు మా బాబిగాడు అమాయకంగా మమ్మల్ని చూసి నవ్వేడు

పహాకారశాఖ మంత్రి డి పంతవయ్యగారు రాయపురం ఆంధ్ర విద్యార్థి కాంగ్రెసు వారిశోభ్యవ నిధి అధ్యక్షతవహించారు మద్రాసు కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ ఎస్ శంకరన్ ఉపన్యసించారు.

నియంతృత్వ రాజ్యాల్లో సంస్కృతి

(5-వ పేజీ తరువాయి)

ప్రజాహితులం, మా విషయంలో ఇలా జరగదు' అనుకునే వారికి ఇక హెచ్చరిక అట్టి వారికోసం సోవియెట్ యూనియన్‌లోని కొందరు సుప్రసిద్ధ లైఖకులు రచయితల చరిత్ర వివరిస్తాను డిమిట్రి పావుకోవిచ్ రష్యాలో విశేషమైన గౌరవం సంపాదించాడు స్టాలిన్ బహుమతులు పొందాడు 1930 లోనే ప్రతిభావంతుడైన వాళ్ళయ కొరుడుగా, స్వతంత్రచిత్రకళ పోకడలు పోగలిగిన మేధావిగా కీర్తిపొందాడు 1936 జనవరి 20 వ ఆయన 'లేడీ మాక్‌బెత్ సోవియెట్ సంగీత ప్రపంచంలో ఒక అపూర్వమైన సృష్టి అని "ప్రజాసామాన్యం ఆనందించగలిగిన దనీ ఇజ్వెస్టియా పత్రిక వ్రాసింది

సరిగా 8 రోజుల తర్వాత ప్రావదా పత్రిక పొస్టకోవిచ్ సృష్టి సంగీతానికి శత్రుకుటి, ఆయన కూర్చువా నాయకులు పట్ల పొగడ్తను చూపితే మీ పొడనీ, ప్రజా సామాన్యానికి అర్థమయ్యేది కాదనీ ఖండించింది పొస్టకోవిచ్ తలవంచి, తిరిగి సోవియెట్ అధికారుల అనుగ్రహం సంపాదించుకొనజాలనికి ప్రయత్నించి కృతకృత్యుడైనాడు

అయితే ఏం? నియంతృత్వపు క్రింద ఏ పౌరునికి సంపూర్ణమైన భద్రత ఉండకూడదు 1948 ఫిబ్రవరి 11-న సోవియెట్ సంగీతంలో ఫార్మలిస్టు పద్ధతులపై "ప్రావదా" తిరిగి జాడీ ప్రారంభించింది ఒక దశాబ్దం పర్యంతం తలవంచినా పొస్టకోవిచ్‌కి రక్షణ లేకపోయింది లోగడ కమ్యూనిస్టుపార్టీ మెచ్చుపొందిన రచనలను, బహుమతులు పొందిన బాణీలికూడా నిషేధించారు 1940-లో షోస్టకోవిచ్‌నెన్ సింఫోనీ మెచ్చుకున్న విమర్శకులు జెర్జా జిటోమిర్‌స్కీ, నీనికాబ్ షెబ్లమ్‌స్కీన్, బొలోనెట్సు, మార్టిసోవ్‌లను 1948 లో ఖండించారు ఫొస్టకోవిచ్ అప్పుడు స్టాలిన్‌ను, స్టాలిన్ నీతిపారుదల ప్రణాళికను స్టాలిన్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను కీర్తిస్తూ పాటలు రచించాడు తన రచనలను మెచ్చుకున్న విమర్శకులకు విధింపబడిన శిక్షలను హర్షించాడు

ఆయన ఇప్పుడు తిరిగి సోవియెట్ నియంతల అనుగ్రహానికి పాత్రుడైనాడు ఆయన రచనలలో కొన్ని నిషిద్ధం మరికొన్ని మన్నన పొందుతున్నవి కళ్లెం కొంచెం సడలించాడు భార్యబిడ్డలను దేశంలో విడిచి ఎక్కడికైనా వెళ్ళడానికి కూడా అనుమతి ఇస్తున్నారు

స్టాలిన్ బహుమతులు

స్టాలిన్ బహుమతుల విషయం మరొకటి 1951 మార్చి 15-న "ఫండి గౌవ్‌న్సు ఆఫ్ ది పార్టీ"కు స్టాలిన్ బహుమతి ఇవ్వబడింది కొలదిరోజుల తరువాత స్టాలిన్ ఆపరేషనుకు తట్టుకోలేకపోయింది మే 18 న మంత్రివర్గం వారు ఆ బహుమతి రద్దు చేశారు నియంతృత్వం క్రింద ప్రభుత్వం నియంత స్వంత ఆస్తి బహుమతులు ఆయనవి రచయితలు కాయకులు ఆయన తండ్రిమాగులు వంటివారు బహుమతి రద్దు చేయడం ఒక్కటే కాదు ఆ పేపరా రచించిన రచయిత కు శిక్షవిధింపబడింది ఆయన తన నేరం అంగీకరించవలసి వచ్చింది థియేటర్ డైరెక్టరు, ఆల్ యూనియన్ ఆర్ట్సు కమిటీ అధిపతి తొలగించబడ్డారు

ఫదయేవ్ రచించిన "యంగ్ గార్డు" నవల విషయంకూడా అంతే 1945 లో ఆ నవలకు స్టాలిన్ బహుమతి లభించింది రెండేళ్ళ తరువాత ఆ నవలలో "కమ్యూనిస్టు పార్టీకన్న కమ్యూనిస్టు యువజనసంఘానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడినట్లు అధికారుల నిర్ణయించారు ఫదయేవ్ తన నవల తిదనుసరించి నాటకంగా మార్చుకోవలసి క్రిందటి ఏడాది ఆయన తన నవలను మరొక దృక్కోణం నుపరిచించుకొనవలసి వచ్చింది

'ఓల్డ్ బోల్షివిక్'

పార్టీలో సభ్యత్వం ఉంది భేదం లేదనుకునేవారు లెజిమెన్‌స్కీ ఉదంతం తెలుసుకోవడం మంచిది కొన్ని ఎంపత్సంవత్సరాలపాటు రష్యాలోని "ఓల్డ్ బోల్షివిక్" అనేవారు అగ్రగణ్యుడు గా ఆయన పనిచేసినవాడే ఆయన పార్టీవిధానం ఎలాంటిదైనా దాని ఆధారంచేసుకొని గేయాలు రచించగలిగిన కవి, 1937 ఫిబ్రవరి 28 వ "రష్యాలోకల్లా గొప్ప రాజకీయ కవులలో మొదటివాడు"గా ప్రావదా పత్రిక ఆయనను వేర్కొన్నది జూన్ 8 న ఆయన ఆఖరిశ్వాసను అవ ఘోషనచేస్తూ వ్యంగ్య గేయాలు రచించాడు జూన్ 12 న యువచేవ్ స్మారకదినంనాడు హర్షిస్తూ గేయాలు వ్రాశాడు మరి ఘడ్నాలున్న తోలుకోవలసిన ఆయన తన "సేరాలు అంగీకరించవలసిన పరిస్థితిలో పడ్డాడు అధికారులు ఆయన ప్రజాశత్రువని ఖండించినవి తినమనుంచి ఇతరులు చెప్పేదాని కన్న తనరచనలే ఎక్కువ ప్రధానమైనవని ఆయన మెరపెట్టుకున్నాడు. ఎవరూ ఆలకించలేదు. పరికదా, 1916 నుంచి అంటే రష్యన్ విప్లవానికి ఒక ఏడాది ముందునుంచి ఆయన ఏపార్టీలో సభ్యుడుగా జీవించుకున్నాడో ఆ పార్టీనుంచి ఆయనను తొలగించారు

మేయర్ హౌల్డ్ పతనం

1920 లో సోవియెట్ నాటకరంగం గురించి ఎన్నో పుస్తకాలు వెలువడినవి ఆకస్మికంగా అవన్నీ తునుకలు పెట్టారు. ఇప్పుడు సోవియెట్ నాటకరంగం చరిత్ర గురించిన గ్రంథము లేదు లియోన్ ట్రాట్‌స్కీ అనే వ్యక్తి ప్రవక్తలేకుండానే అంతర్యుద్ధ చరిత్ర రచించదగలిగిన సోవియట్ అధికారులు మెయర్‌హౌల్డు ప్రవక్త లేకుండా నాటకరంగం చరిత్ర రచించడానికి మార్గం మార్గం కనపెట్టలేక పోయారు. ఇప్పుడు మెయర్ హౌల్డు పేరు తలపెట్టడం నేరం 1939 జూన్‌లో సోవియెట్ థియేటర్ డైరెక్టర్ల సమావేశంలో "తప్పు పార్శ్వలిస్టు తీర్పు జారీ" అంగీకరించడానికి ఆయన బద్ధుడు కాని ఆయన ధైర్యంగా తన జీవితాన్ని, నాటక రంగానికి చేసిన సేవను పరిరక్షించుకున్నాడు అనుగు పటి రోజున ఆయనను అరెస్టు చేశారు. మెయరు హౌల్డు ఆచూకీ తెలియకుండా పోతుంది మరికొంత కాలంలో ఆయనభార్య జినైదా రెయిఖ్‌ను ఆమె గృహంలో ఎవరో హత్య చేశారు. మెయర్ హౌల్డు ఎంతటి ప్రతిభాశాలి అయిన రచయితో 1920 లలో ప్రదర్శించిన వారికి తెలుసు

ఎయిసెన్‌స్టీన్

"బాటెంకిన్" "టెన్ డేస్ దట్ షూక్ ది వర్ల్డు" వంటి చిత్రాలు నిర్మించిన సెర్గెయి ఎయిసెన్‌స్టీన్ ప్రతిభ ఎట్టిదో ప్రపంచానికి తెలుసు 1930 లలో ఆయన చిత్రాలన్నీ నిషేధింపబడినవి అధికారుల ఆజ్ఞలు అనుసరించి ఆయన "జనరల్ లైన్" అనే చిత్రాన్ని నిర్మించాడు కమ్యూనిస్టు పార్టీకన్న కమ్యూనిస్టు యువజనసంఘానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడినట్లు అధికారులు నిర్ణయించారు ఫదయేవ్ తన నవలలో మార్పులు చేయమని అధికారులు ఆయనను ఆజ్ఞాపించారు ఆ చిత్రం రెండవభాగం నిషేధింపబడిన ప్పుడు ఎయిసెన్‌స్టీన్ గుండెజబ్బుతో బాధపడ్డాడు అప్పటినుంచి తేరుకున్న తరువాత "పక్షుల వంక చూస్తూ విధ్యుక్తధర్మం విస్మరించిన కొందరు పెద్ద పక్షి ని" తో తన పోల్చుకుంటూ ఆయన ఒక చిత్రమైన వేరొంగీకారపత్రం వ్రాశాడు "ఇవాన్ ది టెరిబుల్" అనే చిత్రాన్ని ప్రదర్శించారు. కాని, 1948-లో తిరిగి హృదయగతి నిరోధం ఏర్పడి ఎయిసెన్‌స్టీన్ ఆకస్మికంగా మృతి చెందాడు.

సోవియెట్ యూనియన్‌లో ఇట్టి నిర్భాగ్య జీవితాలు ఎన్నో ఉన్నవి తమ అంతరాత్మకు ద్రోహం తలపెట్టలేని వారిందరి జీవితాలు దుఃఖాంతంగా పరిణమించినవి

భూత భవిష్యద్వర్తమానాలు తూడ్చేసిస్తూ సర్వాంతర్యామిగా పాలిస్తున్న భగవంతుడుగా అధికారం చలాయించడానికి లూనుకునే నియంతృత్వం రచయితలు కళాకారులలోని వైశిష్ట్యాన్ని స్వాతంత్ర్యాన్ని సహించదు. కూర్చు లేకపోయినవాడు శిక్షిస్తుంది. అంతరాత్మకు ద్రోహం తలపెట్టలేని రచయితలకు తుపాకినుండో లేక ప్రవాసమో గతి

మానవుడు మానవమాత్రుడైన కారణంచేత ఈ నియంతృత్వ నిరంకుశత్వం విజయం పొందించలేదు ఎట్టి పరిస్థితులలోనైనా మానవుడు తన వైశిష్ట్యాన్ని కోల్పోడు.

పక్షపాతులకు లైన రచయితలు సోవియెట్ యూనియన్‌లో తమ సోదరులకు పట్టిన గతి తెలుసుకోవాలి ఆనాడు సంస్కృతి స్వాత